చదువు

10

■ e-mail: edc@eenadu.in

హైదరాబాద్

ఈనాడు

సోమవారం ఏప్రిల్ 24, 2023

బీఎస్సీ బయోకెమిస్ట్రీ చేశాను. తర్వాత ఎంఎస్సీ బయోకెమిస్ట్రీ చదవడం మంచిదేనా? లేదా ఇతర కాంబినేషన్లతో ఎంఎస్సీ చేయడం మేలా?
– శ్రీనివాస్

పీజీలో ఏ కాంబినేషన్ మేలు?

■ బీఎస్సీ బయోకెమిస్ట్రీ తరువాత, ఎంఎస్సీ బయోకెమిస్ట్రీ చేసే అవకాశం ఉంది. ఎంఎస్సీ బయోకెమిస్ట్రీ చేసినవారికి కార్పొరేట్ హాస్పిటల్స్, బయోటెక్ కంపెనీలు, ఫుడ్ అండ్ బేవరేజెస్ ఇండస్ట్రీలు, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ఫార్మా, కెమికల్, ఫోరెన్సిక్, హెల్త్ కేర్ సంస్థల్లో ఉద్యోగావకాశాలు ఉంటాయి. మీకు బోధన రంగంపై ఆసక్తి ఉంటే జూనియర్/ డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకులుగా పనిచేయవచ్చు. బయోకెమిస్ట్రీలో పీహెచ్‌డీ చేసి, విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా/ పరిశోధన సంస్థల్లో శాస్త్రవేత్తలుగా స్థిరపడవచ్చు. ఎంఎస్సీలో బయోకెమిస్ట్రీ కాకుండా దీనికి అనుబంధంగా ఉన్న మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, బయో ఇన్ఫర్మాటిక్స్, సిస్టమ్స్ బయాలజీ, ప్లాంట్ బయాలజీ, యానిమల్ బయాలజీ, బయోమెడికల్, బయో ఫిజిక్స్, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, టాక్సికాలజీ, ఇమ్యునాలజీ లాంటి సబ్జెక్టులు కూడా చదవొచ్చు. పైన పేర్కొన్న అన్ని కోర్సులకూ ఉద్యోగావకాశాలు బాగుంటాయి.
– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

నైపర్ సీటుకు పోటీ పడతారా?

● ఫార్మసీలో ప్రామాణిక కోర్సులు ● నైపర్ జేఈఈ-2023

దేశంలో ఫార్మా రంగం శరవేగంగా విస్తరిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఎన్నో ఫార్మా సంస్థలు ఔషధాల తయారీలో భాగమవుతున్నాయి. ఎక్కువమంది ఇందులో ఉపాధి పొందుతున్నారు. ఈ రంగంలో ఉన్నత విద్య దిశగా అడుగులేయాలని ఆశించేవారు రాయాల్సిన పరీక్షల్లో ముఖ్యమైనది నైపర్ జేఈఈ. ఇందులో సాధించిన స్కోరుతో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (నైపర్)ల్లో ప్రవేశం లభిస్తుంది. ఫార్మసీ చదువుల్లో జాతీయ ప్రాధాన్య సంస్థలుగా వీటిని నెలకొల్పారు. ఇక్కడ వివిధ స్పెషలైజేషన్లు అందుబాటులో ఉన్నాయి. ఈ సంస్థల్లో ప్రాంగణ నియామకాలూ జరుగుతున్నాయి. నైపర్ జేఈఈ-2023 ప్రకటన వెలువడిన నేపథ్యంలో పూర్తి వివరాలు..

దేశవ్యాప్తంగా 7 నైపర్‌లు ఉన్నాయి. వీటిని.. అహ్మదాబాద్, గువాహటి, హాజీపూర్, హైదరాబాద్, కోల్‌కతా, రాయ్‌బరేలీ, మొహాలిల్లో నెలకొల్పారు.

ఉన్నత బోధన ప్రమాణాలు, ఆధునిక ప్రయోగశాలలు, వసతులు ఈ సంస్థల ప్రత్యేకత. ఇక్కడ ఉన్నత విద్య అభ్యసించిన విద్యార్థులు ఫార్మాకు సంబంధించి బోధన, పరిశోధన రంగాల్లోనూ రాణించే అవకాశాలు ఎక్కువ. నైపర్‌లు ప్రపంచంలో పేరొందిన సంస్థలతో కలిసి ఫార్మసీలో బోధన, పరిశోధనలకు మేటి వేదికలుగా కొనసాగుతున్నాయి.

> ఇంజినీరింగ్‌కు ఐఐటీలు, వైద్యవిద్యకు ఎయిమ్స్‌ల మాదిరి ఫార్మసీలో మేటి చదువులకు వేదికలు.. నైపర్‌లు. ఇక్కడ పలు స్పెషలైజేషన్లతో ఎంఫార్మసీతోపాటు ఎంబీఏ ఫార్మా కోర్సు అందుబాటులో ఉంది. ఫార్మా రంగంలో పీహెచ్‌డీని పూర్తి చేసుకోవచ్చు.

ఇంటిగ్రేటెడ్ పీజీ పీహెచ్‌డీ

గత (2022-23) విద్యా సంవత్సరం నుంచి ఆరేళ్ల వ్యవధితో ఇంటిగ్రేటెడ్ పీజీ-పీహెచ్‌డీ కోర్సులను నైపర్‌లు ప్రారంభించాయి. ఇందులో మొదటి రెండేళ్లు పీజీ కోసం, తర్వాత నాలుగేళ్లు పీహెచ్‌డీకి కేటాయించారు. రాత పరీక్ష, ఇంటర్వ్యూలతో కోర్సులోకి తీసుకుంటారు. మొదటి రెండేళ్లు పీజీ ఫెలోషిప్, తర్వాతి నాలుగేళ్లు పీహెచ్‌డీ ఫెలోషిప్ అందుతుంది. నైపర్ పీజీ కోర్సులో చేరడానికి ఉన్న అర్హతలే ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీకీ వర్తిస్తాయి. ఈ సంస్థల్లో ఫార్మసీ పీజీ కోర్సుల్లో చేరినవారు చదువు పూర్తయ్యేంత వరకు ప్రతి నెలా రూ.12,400 స్టైపెండ్ పొందవచ్చు. ఎంబీఏ ఫార్మా కోర్సుకు స్టైపెండ్ వర్తించదు. ఈ కోర్సులో చేరిన మెరిట్ విద్యార్థులకు ఆయా సంస్థలు ప్రత్యేకంగా స్టైపెండ్ చెల్లిస్తున్నాయి.

కోర్సులు, స్పెషలైజేషన్లు

ఎంఫార్మసీ, ఎంటెక్ (ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ), ఎంఎస్ (ఫార్మసీ), ఎంబీఏ (ఫార్మాస్యూటికల్ మేనేజ్‌మెంట్)

ఎంఎస్ ఫార్మసీలో: పది స్పెషలైజేషన్లు ఉన్నాయి. మెడిసినల్ కెమిస్ట్రీలో 133, నేచురల్ ప్రొడక్ట్స్‌లో 59, ట్రెడిషినల్ మెడిసిన్‌లో 5, ఫార్మా స్యూటికల్ ఎనాలిసిస్‌లో 104, ఫార్మకాలజీ అండ్ టాక్సికాలజీలో 152, రెగ్యులేటరీ టాక్సికాలజీలో 48, ఫార్మాస్యూటిక్స్‌లో 158, బయోటెక్నాలజీలో 91, ఫార్మకో ఇన్ఫర్మాటిక్స్‌లో 39, రెగ్యులేటరీ ఎఫైర్స్‌లో 10 సీట్లు ఉన్నాయి.

ఎంఫార్మసీలో: ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ (ఫార్ములేషన్స్)లో 27, ఫార్మసీ ప్రాక్టీస్‌లో 45, క్లినికల్ రిసెర్చ్‌లో 9 సీట్లు.

ఎంటెక్: ప్రాసెస్ కెమిస్ట్రీలో 32, బయోటెక్నాలజీలో 11, బయోఫార్మాస్యూటికల్స్‌లో 54 సీట్లు.

ఎంటెక్/ఎంఎస్: మెడికల్ డివైజెస్‌లో 63 సీట్లు.

● ఎంబీఏ ఫార్మాస్యూటికల్ మేనేజ్‌మెంట్‌లో 119 సీట్లు.

● మొత్తం అన్ని పీజీల్లోనూ కలిపి 1158 సీట్లు ఉన్నాయి.

అర్హత: బీఫార్మసీ ఉత్తీర్ణత. కొన్ని కోర్సులకు బీవీఎస్సీ, ఎంబీబీఎస్, నిర్దేశిత విభాగాల్లో ఎమ్మెస్సీ, బీటెక్ పూర్తిచేసుకున్నవారికీ అవకాశం ఉంది. సంబంధిత కోర్సుల్లో 60 శాతం మార్కులు తప్పనిసరి. ఎస్సీ, ఎస్టీలకు 55 శాతం, దివ్యాంగులైతే 50 శాతం ఉండాలి. ప్రస్తుతం చివరి ఏడాది కోర్సులు చదువుతున్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే నైపర్ కోర్సులకు దరఖాస్తు చేసుకున్నవారు జీప్యాట్ /గేట్ /నెట్‌లో అర్హత సాధించడం తప్పనిసరి.

పీజీ పరీక్ష ఇలా...

మెడికల్ డివైజెస్ కోర్సు తప్పించి, అన్ని పీజీ కోర్సులకు ఒకటే పరీక్ష. దీన్ని ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. ఇందులో 200 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు వస్తాయి. పరీక్ష వ్యవధి 2 గంటలు. రుణాత్మక మార్కులు ఉన్నాయి. ప్రతి తప్పు సమాధానానికీ పావుశాతం మార్కులు తగ్గిస్తారు. ప్రశ్నలను బీఫార్మసీ లేదా సంబంధిత విభాగాల్లో ఎమ్మెస్సీ సబ్జెక్టుల నుంచి అడుగుతారు. జనరల్ ఆప్టిట్యూడ్, రీజనింగ్, బేసిక్ ఇంగ్లిష్ నుంచీ కొన్ని ప్రశ్నలు వస్తాయి. ఇందులో ప్రతిభ చూపిన వారికి మెరిట్, రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయిస్తారు.

ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీలో 106 సీట్లు ఉన్నాయి. వీటికి దరఖాస్తు చేసుకున్నవాళ్లు పీజీకి నిర్వహించే పరీక్షనే రాయాలి. ఎంబీఏలో 119 సీట్లు ఉన్నాయి. ఇందులో ప్రవేశానికి బృందచర్చలు, ముఖాముఖి నిర్వహిస్తారు. అహ్మదాబాద్, హైదరాబాద్, ఎస్ఏఎస్ నగర్ (మొహాలీ) క్యాంపస్‌ల్లోనే ఎంబీఏ అందిస్తున్నారు.

పరీక్షలో విజయానికి బీఫార్మసీ పుస్తకాల్లోని ముఖ్యాంశాలను బాగా చదవాలి. జీప్యాట్, నైపర్ జేఈఈ పాత ప్రశ్నపత్రాలను అధ్యయనం చేయడం ద్వారా పరీక్షలో ఎక్కువ మార్కులు పొందవచ్చు.

పీహెచ్‌డీ పరీక్ష

బయలాజికల్, ఫార్మాస్యూటికల్, కెమికల్ సైన్సెస్, బిజినెస్ మేనేజ్‌మెంట్ ఇన్ ఫార్మసీ విభాగాల్లో పీహెచ్‌డీ అందిస్తున్నారు. 249 సీట్లు ఉన్నాయి.

ఎంఎస్ ఫార్మ్/ ఎంఫార్మసీ/ ఎంటెక్ ఫార్మ్ కోర్సులు పూర్తిచేసుకున్నవారు పీహెచ్‌డీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

పరీక్ష ఇంటర్వ్యూల్లో చూపిన ప్రతిభతో సీట్లు కేటాయిస్తారు. పరీక్షలో 170 ప్రశ్నలు ఉంటాయి. వీటికి 85 మార్కులు. రుణాత్మక మార్కులు ఉన్నాయి. తప్పుగా సమాధానం గుర్తిస్తే పావుశాతం మార్కు తగ్గిస్తారు. పరీక్ష వ్యవధి 2 గంటలు. ఇందులో అర్హత సాధించినవారికి 15 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ: మే 16 వరకు.
పరీక్ష: జూన్ 23న.
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ.
వెబ్‌సైట్: https://niperguwahati.ac.in/

నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

బార్క్‌లో 4,374 పోస్టులు

ముంబయి ట్రాంబేలోని భారత అణుశక్తి విభాగానికి చెందిన భాభా అణు పరిశోధనా కేంద్రం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్/ ట్రైనింగ్ స్కీం ద్వారా డీఏఈ విభాగాల్లో వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

1. టెక్నికల్ ఆఫీసర్/ సి: 181
2. సైంటిఫిక్ అసిస్టెంట్/ బి: 7
3. టెక్నీషియన్/ బి: 24

మొత్తం పోస్టులు: 212

ట్రైనింగ్ స్కీం (స్టైపెండరీ ట్రైనీ):

1. కేటగిరీ-1: 1216
2. కేటగిరీ-2: 2946

మొత్తం పోస్టులు: 4,162

విభాగాలు: బయో-సైన్స్, కెమిస్ట్రీ, ఫిజిక్స్, ఆర్కిటెక్చర్, కెమికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్, డ్రిల్లింగ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, మెకానికల్, మెటలర్జీ, మైనింగ్ తదితరాలు.

అర్హత: పోస్టును అనుసరించి పదో తరగతి, పన్నెండో తరగతి, ఐటీఐ, డిప్లొమా, బీఈ, బీటెక్, బీఎస్సీ, ఎంఎస్సీ, ఎంఎల్ఐఎస్సీ.

వయసు (22.5.2023 నాటికి): టెక్నికల్ ఆఫీసర్‌కు 18-35; సైంటిఫిక్ అసిస్టెంట్‌కు 18-30; టెక్నీషియన్‌కు 18-25; స్టైపెండరీ ట్రైనీ కేటగిరీ-1కు 19-24; స్టైపెండరీ ట్రైనీ కేటగిరీ-2కు 18-22 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: ఉద్యోగాన్ని అనుసరించి ప్రిలిమినరీ టెస్ట్, అడ్వాన్స్‌డ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా.

దరఖాస్తు రుసుము: టీవోకు రూ.500; ఎస్ఏకు రూ.150; టెక్నీషియన్‌కు రూ.100; కేటగిరీ-1కు రూ.150; కేటగిరీ-2కు రూ.100; ఎస్సీ/ఎస్టీ, దివ్యాంగులు, మహిళలకు మినహాయింపు ఉంటుంది.

తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: అమరావతి, గుంటూరు, హైదరాబాద్, కరీంనగర్, విజయవాడ, విశాఖపట్నం.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 22-05-2023.

వెబ్‌సైట్: www.barc.gov.in/careers/recruitment.html

స్విమ్స్-తిరుపతిలో ఫ్యాకల్టీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చట్టసభ ప్రకారం ఏర్పాటైన తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్) 142 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు: ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు.

విభాగాలు: అనాటమీ, క్లినికల్ ఫైరాలజీ, జనరల్ సర్జరీ, హెమటాలజీ, మైక్రోబయాలజీ, న్యూరాలజీ, న్యూరో సర్జరీ, సైకియాట్రీ, యూరాలజీ, రేడియాలజీ, పెడియాట్రిక్స్, రుమటాలజీ.

1. ప్రొఫెసర్: సంబంధిత స్పెషలైజేషన్‌లో ఎండీ/ ఎంఎస్/ డీఎన్‌బీ/ ఎంసీహెచ్/ డీఎం. అనుభవం: 8-5 ఏళ్లు పని అనుభవం.

2. అసోసియేట్ ప్రొఫెసర్: సంబంధిత స్పెషలైజేషన్‌లో ఎండీ/ ఎంఎస్/ డీఎన్‌బీ/ ఎంసీహెచ్/ డీఎం. అనుభవం: 2-5 ఏళ్లు.

3. అసిస్టెంట్ ప్రొఫెసర్: సంబంధిత స్పెషలైజేషన్‌లో ఎండీ/ ఎంఎస్/ డీఎన్‌బీ/ ఎంసీహెచ్/ డీఎం. వయసు: 50-55 ఏళ్లు.

ఎంపిక: స్క్రీనింగ్ టెస్ట్/ ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తు ఫీజు: రూ.500.

దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో పంపాలి.

చిరునామా: The Registrar, SriVenkateswara Institute of Medical Sceinces sSVIMSz Alipiri Road, Tirupati, TIRUPATI DISTRICT 517 502.

దరఖాస్తుకు చివరి తేదీ: 08.05.2023.

వెబ్‌సైట్: https://svimstpt.ap.nic.in/jobs.html

నేషనల్ హౌజింగ్ బ్యాంక్‌లో..

న్యూదిల్లీలోని నేషనల్ హౌజింగ్ బ్యాంక్ 42 సీనియర్ ప్రాజెక్ట్ ఫైనాన్స్ ఆఫీసర్, ప్రాజెక్ట్ ఫైనాన్స్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: పోస్టును బట్టి గ్రాడ్యుయేషన్/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ/ ఎంబీఏ (ఫైనాన్స్). **అనుభవం:** 5-15 ఏళ్లు పని అనుభవం ఉండాలి.

ఎంపిక: షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తు ఫీజు: రూ.850.

ఆన్‌లైన్ దరఖాస్తు గడువు: 13.05.2023.

వెబ్‌సైట్: https://nhb.org.in/

ప్రవేశాలు

డీఐఏటీ-పుణెలో ఎంటెక్ కోర్సులు

పుణెలోని డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ (డీఐఏటీ) 2023-24 విద్యాసంవత్సరానికి గాను పీజీ ప్రోగ్రామ్-సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ (ఎంటెక్) ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఏరోస్పేస్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్, సెన్సార్ టెక్నాలజీ, మోడలింగ్ అండ్ సిమ్యులేషన్, మెటీరియల్స్ ఇంజినీరింగ్, డేటా సైన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, టెక్నాలజీ మేనేజ్‌మెంట్, ఆటోమేషన్ రోబోటిక్స్, నానో సైన్స్ అండ్ టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ, రెన్యూవబుల్ టెక్నాలజీ.

అర్హత: కనీసం 55శాతం మార్కులు/ 6 సీజీపీఏతో ఇంజినీరింగ్ డిగ్రీ/ బీఈ/ బీటెక్/ మాస్టర్స్ డిగ్రీ.

దరఖాస్తు ఫీజు: రూ.600. **దరఖాస్తుకు చివరి తేదీ:** 17.05.2023.

రాతపరీక్ష: 13.06.2023. **వెబ్‌సైట్:** https://www.diat.ac.in/

ఆర్ట్ అండ్ డిజైన్ కామన్ ఎంట్రన్స్

కడపలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ (డా.వైఎస్ఆర్ఏఏఫ్‌యూ)... వివిధ ఫైన్ ఆర్ట్స్, డిజైన్ కోర్సులను అందిస్తోంది. 2023-24 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు ఏపీ ఉన్నత విద్యామండలి- ఆర్ట్ అండ్ డిజైన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(ఏడీసెట్)-2023 నోటిఫికేషన్ జారీ చేసింది.

అందించే కోర్సులు: బ్యాచిలర్ ఆఫ్ డిజైన్(ఇంటీరియర్ డిజైన్), బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ (బీఎఫ్ఏ) ఇన్ పెయింటింగ్/ స్కల్ప్‌చర్/ యానిమేషన్/ అప్లయిడ్ ఆర్ట్స్ / ఫొటోగ్రఫీ.

అర్హతలు: ఇంటర్మీడియెట్ (ఎంపీసీ/ ఎంఈసీ/ బైపీసీ/ఎంబైపీసీ/ సీఈసీ/ హెచ్ఈసీ) లేదా తత్సమాన ఉత్తీర్ణత.

సీట్ల కేటాయింపు: ప్రవేశపరీక్ష ర్యాంకు ఆధారంగా.

రిజిస్ట్రేషన్ ఫీజు: ఓసీ అభ్యర్థులకు రూ.1000, బీసీలకు రూ.750, ఎస్సీ/ ఎస్టీలకు రూ.500.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 20.05.2023.

వెబ్‌సైట్: https://www.ysrafu.ac.in/

తాజా ఇంటర్న్‌షిప్‌లు

విజయవాడలో

గ్రాఫిక్ డిజైన్ అండ్ డిజిటల్ మార్కెటింగ్

సంస్థ: సక్సీడో
స్టైపెండ్: నెలకు రూ.2,000-5,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 27
అర్హతలు: గ్రాఫిక్ డిజైన్ అండ్ డిజిటల్ మార్కెటింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/8d4e6d

డేటా అనాలిసిస్

సంస్థ: పింక్‌మూన్ టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ.10,000
ప్రదేశం: ఉయ్యూరు, విజయవాడ
దరఖాస్తు గడువు: మే 1
అర్హతలు: ట్యాలీ నైపుణ్యం
internshala.com/i/9a350d

హైదరాబాద్, విజయవాడల్లో

ఐఓటీ అండ్ క్లౌడ్ మేనేజ్‌మెంట్

సంస్థ: రుఫార్మ్
స్టైపెండ్: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 29
అర్హతలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, అమెజాన్ వెబ్ సర్వర్, ఆండ్రాయిడ్, క్లౌడ్ కంప్యూటింగ్, ఈగల్, గూగుల్ క్లౌడ్ కంప్యూటింగ్, హైబర్‌నేట్ (జావా), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఐఓఎస్, జావా, జావాస్క్రిప్ట్, మాంగోడీబీ, పీసీబీ డిజైన్, పైతాన్ నైపుణ్యాలు
internshala.com/i/1d957c

రోబోటిక్స్

సంస్థ: రుఫార్మ్
స్టైపెండ్: నెలకు రూ.6,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 29
అర్హతలు: ఆండ్రాయిడ్, యానిమేషన్, ఏఎన్ఎస్‌వైఎస్, బయాలజీ, సర్క్యూట్ డిజైన్, కంప్యూటర్ నెట్‌వర్కింగ్, కంప్యూటర్ విజన్, డేటా అనలిటిక్స్, డేటా సైన్స్, డీప్ లెర్నింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఫైర్‌బేస్ క్లౌడ్ మెసేజింగ్, గిట్‌హబ్, గిట్‌ల్యాబ్, రోబోటిక్స్ ప్రాసెస్ ఆటోమేషన్, రోబోటిక్స్ నైపుణ్యాలు
internshala.com/i/741902

విశాఖపట్నంలో

సోషల్ వర్క్

సంస్థ: స్వేచ్ఛా ఏపీ
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 27
అర్హతలు: ఎంఎస్-ఆఫీస్, టీచింగ్
internshala.com/i/ab3277

పీహెచ్‌పీ లారావెల్ డెవలప్‌మెంట్

సంస్థ: క్లౌడ్ఐ టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ.6,000-8,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 30
అర్హతలు: ఆండ్రాయిడ్, యాంగ్యులర్‌జేఎస్, లారావెల్, నోడ్.జేఎస్, పీహెచ్‌పీ, రియాక్ట్‌జేఎస్ నైపుణ్యాలు
internshala.com/i/133783

NEET / EAMCET / EAPCET



ఈనాడు ప్రతిభ

Model Papers 2023

pratibha.eenadu.net / eenadupratibha.net

ఆర్థిక రంగంలో అత్యున్నత ఉద్యోగానికి ఇండియన్ ఎకనామిక్ సర్వీస్ (ఐఈఎస్) దారి చూపుతుంది. ఈ పరీక్షను యూపీఎస్‌సీ దాదాపు ఏటా నిర్వహిస్తోంది. ఇటీవలే ఐఈఎస్-2023 ప్రకటన వెలువడింది. ఆబ్జెక్టివ్, డిస్క్రిప్టివ్ పరీక్షలు, ఇంటర్వ్యూలో చూపిన ప్రతిభతో నియామకాలు చేపడతారు. ఎకనామిక్స్‌లో పీజీ పూర్తిచేసుకున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రకటన పూర్తి వివరాలు...



ఆర్థికశాస్త్రం.. అద్భుత కెరియర్!

దేశంలో అత్యున్నత ఉద్యోగాల భర్తీకి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్‌సీ) పరీక్షలు నిర్వహిస్తోంది. కేంద్ర ఆర్థిక సర్వీసుల్లో అత్యున్నత హోదాలో సేవలు అందించాలనే లక్ష్యం ఉన్నవారికి ఇండియన్ ఎకనామిక్ సర్వీస్ (ఐఈఎస్) దారి చూపుతుంది. ఇందులో ప్రతిభ చూపినవారు జూనియర్ టైమ్ స్కేల్ ఆఫీసర్ హోదాతో కెరియర్ ప్రారంభిస్తారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, అనుబంధ విభాగాల్లో విధులు నిర్వర్తిస్తారు. గ్రూప్ ఏ విభాగంలో క్లాస్-1 అధికారిగా కొనసాగుతారు. విధుల్లో చేరిన మొదటి నెల నుంచే రూ.56,100 (లెవెల్ 10) మూలవేతనం లభిస్తుంది. డీఏ, హెచ్ఆర్ఏ మొదలైన వాటితో సుమారు రూ.లక్ష వేతనం అందుకోవచ్చు. అనుభవం, పనితీరుతో అత్యున్నత హోదాకు చేరుకోవచ్చు. దాదాపు సివిల్ సర్వెంట్లకు ఉన్నంత ప్రాధాన్యం ఎకనామిక్ సర్వీస్‌లో విధులు నిర్వర్తిస్తున్నవారికీ దక్కుతుంది. ప్రభుత్వ ఆర్థిక నిర్ణయాలు, దేశ ప్రగతిలో వీరు భాగస్వాములవుతారు.

పరీక్షలో...

ఇందులో 2 భాగాలు ఉంటాయి. పార్ట్-1లో 6 పేపర్లు రాయాలి. వీటికి వెయ్యి మార్కులు. జనరల్ ఇంగ్లిష్, జనరల్ స్టడీస్ ఒక్కో పేపరు వంద మార్కులకు ఉంటాయి. జనరల్ ఎకనామిక్స్ 1,2,3 పేపర్లతోపాటు; ఇండియన్ ఎకనామిక్స్ ఒక పేపర్ రాయాలి. ఒక్కో పేపర్‌కు 200 మార్కులు కేటాయించారు. ఒక్కో పేపర్ వ్యవధి 3 గంటలు. ప్రశ్నపత్రాలు ఆంగ్లంలోనే ఉంటాయి. అలాగే సమాధానాలు సైతం అదే భాషలో రాయాలి. ఆబ్జెక్టివ్ ప్రశ్నలకు రుణాత్మక మార్కులు ఉన్నాయి. పార్ట్-1లో అర్హత సాధించినవారు పార్ట్-2 ఇంటర్వ్యూకు హాజరవుతారు. ఈ విభాగానికి 200 మార్కులు కేటాయించారు. మొత్తం 1200 మార్కులకు అభ్యర్థి చూపిన ప్రతిభ, రిజర్వేషన్ల ప్రాతిపదికన తుది నియామకాలు చేపడతారు.

భాళీలు: 18
అర్హత: ఎకనామిక్స్ / అప్లైడ్ ఎకనామిక్స్/ బిజినెస్ ఎకనామిక్స్ / ఎకనోమెట్రిక్స్ వీటిలో ఎందులోనైనా పీజీ కోర్సులు పూర్తిచేసినవారు, ప్రస్తుతం ఆఖరు సంవత్సరం పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురు చూస్తున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1, 2023 నాటికి 21 - 30 ఏళ్లలోపు ఉండాలి. అంటే ఆగస్టు 2, 1993 - ఆగస్టు 1, 2002 మధ్య జన్మించినవారు అర్హులు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు; ఓబీసీలకు మూడేళ్లు గరిష్ఠ వయసులో సడలింపులు వర్తిస్తాయి.
ఆన్‌లైన్ దరఖాస్తులు: మే 9 సాయంత్రం 6 వరకు స్వీకరిస్తారు.
పరీక్ష ఫీజు: మహిళలు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు మినహాయించారు. మిగిలిన అభ్యర్థులు రూ.200 చెల్లించాలి.
పరీక్షలు: జులై 23 నుంచి మొదలవుతాయి. ఇవి మూడు రోజులు కొనసాగుతాయి.
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రం: హైదరాబాద్‌లో.
వెబ్‌సైట్: https://upsc.gov.in

ప్రశ్నలిలా..

జనరల్ స్టడీస్, జనరల్ ఇంగ్లిష్ పేపర్లలోని ప్రశ్నలు సాధారణ గ్రాడ్యుయేట్లు ఎవరైనా ఎదుర్కునేలా ఉంటాయి. జనరల్ ఇంగ్లిష్‌లో భాగంగా ఆంగ్లంలో వ్యాసం రాయాలి. మిగిలిన ప్రశ్నలు ఆంగ్లాన్ని ఎలా అర్థం చేసుకుంటున్నారో తెలుసుకునేలా ఉంటాయి. పదాలు ఉపయోగించడం (ఒకాబ్యులరీ), ప్యాసేజ్‌లు, ప్రైసీ అంశాల్లో ప్రశ్నలు వస్తాయి. జనరల్ నాలెడ్జ్‌లో ప్రశ్నలు దైనందిన జీవితంతో ముడిపడి ఉన్నవే ఎక్కువగా వస్తాయి. వర్తమాన వ్యవహారాలకు ప్రాధాన్యముంది. భారత రాజకీయ వ్యవస్థ, రాజ్యాంగం, చరిత్ర, భూగోళం అంశాల నుంచీ ప్రశ్నలుంటాయి. విద్యానేపథ్యం, నైపుణ్యాలతో సంబంధం లేకుండానే వీటిని ఎదుర్కోవచ్చు. హైస్కూల్ సోషల్ పుస్తకాలు బాగా చదువుతూ, తాజా అంశాలను నోట్సు రాసుకుంటే చాలు.

ఎకనామిక్స్ ప్రశ్నపత్రాలు.. ఆ సబ్జెక్టులో పోస్టు గ్రాడ్యుయేషన్ స్థాయిలో ఉంటాయి. థియరీ ఉపయోగించి సమస్యను విశ్లేషించగలగాలి. భారత ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటోన్న సమస్యలనే ప్రశ్నలగా మలుస్తారు. అందువల్ల సబ్జెక్టుపై గట్టి పట్టు ఉన్నవారే సమాధానాలు రాయగలరు. ఇందుకోసం ముందుగా మూడేళ్ల యూజీ ఎకనామిక్స్ పాఠ్యపుస్తకాల్లోని ప్రాథమికాంశాలను బాగా అధ్యయనం చేయాలి. అనంతరం పీజీ పుస్తకాలు శ్రద్ధగా చదవాలి. సివిల్ సర్వీసెస్ ఎకనామిక్స్ ఆప్షనల్ సబ్జెక్టు పాత ప్రశ్నపత్రాలు సాధన చేస్తే మంచిది. సబ్జెక్టు ప్రశ్నలు వ్యాసరూపంలో ఉంటాయి కాబట్టి రాత నైపుణ్యాలు పెంపొందించుకోవాలి. గతంలో నిర్వహించిన ఐఈఎస్ ప్రశ్నపత్రాలు పరిశీలించి, సన్నద్ధతను అందుకు అనుగుణంగా మలచుకోవాలి. అలాగే ఆర్‌బీఐ, నెట్ ఎకనామిక్స్ విభాగం ప్రశ్నపత్రాలూ అధ్యయనంలో ఉపయోగపడతాయి.